

# కోలాటాల కోలాహాలం

బతుకమ్మ వేడుకల నేపథ్యంలో నగరం పూలవనమవుతోంది. గురువారం తంగేడు, గునుగు, చామంతి, బంతి, గుమ్మడి, మందార పూలతో ఐదంతరాల అట్ల బతుకమ్మను పేర్చి సాయంంత్రం కోలాటం చేస్తూ గౌరమ్మను ప్రసన్నం చేసుకోవటానికి ఉయ్యాల పాటలు ఆలపించారు.

**నేడు అలిగిన బతుకమ్మ**





హైదరాబాద్ వార్త



సెక్రటేరియట్‌లో బతుకమ్మను తీసుకొస్తున్న ఓ ఉద్యోగిని, జీహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ ఆఫీసులో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మేయర్ విజయలక్ష్మి

# సర్వాంగ సుందరం

**రూ.7.15 కోట్లతో 'బతుకమ్మ కుంట' పునరుద్ధరణ**

**చుట్టూ ఫెన్సింగ్ ..వాకింగ్ ట్రాక్..ప్లేఏరియా**

**నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం**

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** బతుకమ్మకుంట తన పేరును సార్థకం చేసుకుంది. కబ్జాల కోరల్లో చిక్కుకున్న చెరువు నేడు జీవం పోసు కుంది. ముళ్ల పొదలు.. పిచ్చి మొక్కలతో అటువైపు చూడాలంటేనే భయ పడే విధంగా ఉన్న బతుకమ్మ కుంట.. నేడు జలకళతో చూడముచ్చటగా తయారయ్యింది. కబ్జాల చెరను విడిపించుకుని కనువిందు చేస్తోంది. ఆక్రమణల నుంచి బయట పడి ఆహ్లాదంగా మారింది. ఇలా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఇదంతా హైడ్రా చొరవతోనే సాధ్యమైందని అక్కడి నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్వాంగ సుందరంగా మారిన చెరువును చూసి ఇది కలా.. నిజమా అని సంబుర పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పానికి, హైడ్రా పని తీరుకు బతుకమ్మ కుంట నిదర్శనమంటున్నారు. నేడు ప్రారంభోత్సవానికి వస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి బతుకమ్మలతో ఘన స్వాగతం చెప్పేందుకు అక్కడి నివాసితులు సిద్ధమయ్యారు. ఒకప్పటి ఎర్రకుంటనే.. కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందని స్థానికులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. అనవాళ్లు లేని బతుకమ్మకుంట పనులను హైడ్రా మందు వేసవిలో దాదాపు రూ. 7.15 కోట్లతో చేపట్టింది. జేసీబీలతో మోకాలు లోతు తవ్వగానే గంగమ్మ తల్లి ఉబికి వచ్చింది. బతుకమ్మ కుంట బతికే ఉందని రుజువు చేసి అక్కడి స్థానికులలో ఆనందం పెల్లుబికింది. అంబర్‌పేట మండలం, బాగ్‌అంబర్‌పేట్‌లోని సర్వే నంబరు 563లో 1962 -63 లెక్కల ప్రకారం మొత్తం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట. బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాల విస్తీర్ణం అని సర్వే అధికారులు తేల్చారు. అయితే తాజా సర్వే ప్రకారం అక్కడ మిగింది కేవలం 5.15 ఎకరాల విస్తీర్ణం మాత్రమే దీంతో ప్రస్తుతం మిగిలి ఉన్న 5.15 ఎకరాల విస్తీర్ణంలోనే బతుకమ్మ కుంటను పునరుద్ధరించారు. బతుకమ్మకుంట ఇప్పుడు పిక్నిక్ స్పాట్‌గా మారింది. చెరువు అభివృద్ధిని దగ్గరగా పరిశీలించిన స్థానికులు సాయంత్రం అయితే చాలు అక్కడకు చేరుకుని సేదదీరుతున్నారు. బతుకమ్మ కుంట చుట్టూ ఎన్నో ఆకర్షణలు వచ్చాయి. పిల్లల ప్లే ఏరియా అందుబాటులోకి వచ్చింది. వయసు మళ్లిన వారు అక్కడ కూర్చొని సేద దీరేందుకు గుమ్మటాలు ఏర్పాటు చేశారు. చుట్టూ నడక దారి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చెరువులో వరద నీరు వచ్చి చేరడంతో నిండు కుండను తలపిస్తోంది.అలాగే బోటు షికారు ఏర్పాటు చేశారు. ఇలా అభివృద్ధి చేసిన చెరువును సిఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు నేడు అంకితం ఇవ్వనున్నారు. అలాగే బతుకమ్మ ఉత్సవాలను ఇక్కడే నిర్వహించనున్నారు.



ప్రారంభోత్సవానికి ముస్తాబైన బతుకమ్మ కుంట



# ఫుల్ కిక్ ..

**జిల్లాలో 179 వైన్సులకు దరఖాస్తుల ఆహ్వానం**

**హైదరాబాద్ -82, సికింద్రాబాద్ -97**

**గౌడ్స్, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు**

**ఓపెన్ కేటగిరీలో 155 షాపులు**

**అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ 23న డ్రా**

**ఒక్కో దరఖాస్తుకు 3లక్షలు ఫీజు నిర్ణయం**



డ్రా ద్వారా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఎక్సైజ్ అధికారులు పంచాక్షరి, శ్రీనివాసరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** నగర వాసులకు లిక్కర్ మరింత కిక్‌ఎక్కనునంది. జిల్లా పరిధిలో మద్యం దుకాణాలకు యంత్రాంగం రిజర్వేషన్లు ఖరారు చేసింది. జిల్లా పరిధిలో 179 దకాణాలకు గానూ ఎస్సీ, ఎస్టీ, గౌడ్ కేటగిరిలకు 24 రిజర్వుడ్ చేసి మిగిలిన 155 దుకాణాలను ఓపెన్ కేటగిరికి కేటాయించారు. ఈమేరకు జిల్లా హరిచందదాసరి ఆదేశాల మేరకు డ్రాపద్దతిని షాపుల కేటాయింపు చేపట్టడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లె హైదరాబాద్ జిల్లా పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లలో ఎస్సీ, ఎస్టీ, గౌడ్స్ అలాగే జరనల్ కోటాలలో టోకెన్ సిస్టం ద్వారా డ్రా పద్ధతిని ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్. పంచాక్షరి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎన్. శ్రీనివాసరావు లతో కలస డ్రా పద్ధతి ద్వారా కేటాయింపులు చేపట్టారు.హైదరాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్సీలకు 4 షాపులు, ఎస్టి 1, గౌడ్స్ లకు 5 అలాగే జనరల్ కేటగిరీలో 72 మొత్తం 82 షాపులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్సీలకు 7 షాపులు, ఎస్ టి లకు 1, గౌడ్స్ లకు 6 అలాగే జనరల్ కేటగిరీలో 83 షాపులు మొత్తం 97 షాపులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి డ్రా పద్ధతిని ఎస్సీ ఎస్టీ సంక్షేమ అధికారులు,అలాగే ఎక్సైజ్ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు ప్రవీణ్ కుమార్, కోటాజి, ఎక్సైజ్ అధికారులు తది తరలు పాల్గొన్నారు.

**ఓపెన్ కేటగిరిలో 155 దుకాణాలు ...**

టెండర్ ద్వారా గతంలో షాపులు దక్కించు కున్న వారి లైసెన్స్‌గడువు ముగియ దంతో పాతషాపులతో పాటు కొత్తగా అందుబాటులోకి తె చ్చిన షాపులకు టెండర్లు పిలవాలని నిర్ణయించారు. టెండర్ ప్రకటనలకు ముందే రిజర్వేషన్లు ఖరారు చేయాలని ..ఈమేరకు ఆయా సామాజిక వర్గాలకు డ్రా పద్దతిలో షాపు నంబర్లను ఎంపిక చేశారు. హైదరాబాద్‌లో 72 దుకాణాలను ఓపెన్ కేటగిరిలో ఉంచగా సికింద్రాబాద్ పరిధిలో 83 దుకాణాలను ఓపెన్ కేటగిరిలో ఉంచారు.

**లాటరీ తీసేది ఇలా ...**

షాపుల గెజిట్ సీరియల్ నంబర్లతో కూడిన టోకెన్లను ఓటేబుల్‌పై ఉంచుతారు. వీటి నుంచి షెడ్యూల్ ఏరియాలోని షాపుల సీరియల్ నంబర్లు కలిగిన టోకెన్లను వేరుచేసి ప్రతే ్యకంగా డ్రా తీస్తారు. మిగిలినవాటిని ఓబాక్స్ లో ఉంచి ఒక షాపు తరువాత మరోషాపుకు డ్రా తీస్తు వెళ్తున్నారు. ముందు ఓటోకెన్ డ్రా ఎస్సీలకు,రెండో టోకెన్ డ్రా ఎస్టీలకు ,మూడో టోకెన్ డ్రా గౌడ్‌లకు ఇలా క్రమపద్దతిలో డ్రా తీస్తారు.రిజర్వేషన్ల ప్రకారం షాపుల కేటాయింపు పూర్తయ్యాక మిగిలిన షాపులకు ఓపెన్‌డ్రా ఉంటుంది. ఈప్రక్రియ మొత్తం పూర్తయ్యాక ఈమూడు క్యాటగిరీలకు కేటాయించిన షాపుల వివరాలను విడుదల చేశారు.

**అక్టోబర్ 18వరకు దరఖాస్తుల స్వీకరణ.. 23న డ్రా**

మద్యం దుకాణాల దరఖాస్తులను నేటి నుంచి అక్టోబర్ 18వరకు స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకునేవారు ప్రతి దరఖాస్తుకు 3లక్షల డిడి,లేదా చలాన్ రూపంలో చెల్లించి రసీదు జతపరచాని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. దరఖాస్తు ఫారాలను డిపివో కార్యాలయంలోగానీ, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో కానీ, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ కార్యాలయంలో గానీ అందజేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు అందజేసిన వెంటనే 23న జరిగే డ్రాలో పాల్గొనడానికి అవసరమైన ఎంట్రీ పాస్‌ను అందజేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

# అందరూ బస్తీ బాట పట్టండి

**క్షేత్రస్థాయికి వెళితేనే సమస్యలు తెలుస్తాయి**

**ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలను నివారించాలి**

**విద్యుత్ సిబ్బందికి సిఎండి ముషారఫ్ ఫరూఖీ ఆదేశం**

**చార్మినార్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** బస్తీ బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రతీ బస్తీలో పర్యటించి విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, సిఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం సిఎండి చార్మినార్, బహదూర్‌పుర్ నియోజకవర్గాల పరిధిలోని హుస్సేనీఆలం, బహిరూఫియాగల్లీ, చంద్రికపురం,

మిగతా 2లో



పాతబస్తీలో పర్యటిస్తున్న సిఎండి

# చిన్నారుల్లో మాతృభాష మందగిస్తోంది

**ఉపాధ్యాయులతో పరిరక్షణ సాధ్యం**

**పలువురు భాషావేత్తల పిలుపు**

**నాంపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** అత్యంత గొప్పవైన తెలంగాణ భాషా, సాహిత్యాలు సౌందర్య రాసు లని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వెయ్యేళ్ల తెలంగాణ సాహిత్యంలో ఆనాటి పాల్కురికి మొదలు నేటి ఆధునిక కవుల వరకు ఎంతోమంది సాహితీవేత్తలు భాషా సాహిత్యాలను సుసంపన్న చేస్తూ వచ్చారన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో ప్రముఖకవి డా. అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిన్నారెడ్డి ఆచార్య గంటా జలంధర్‌రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ భాష-సమగ్ర పరిశీలన గ్రంథాన్ని ఆవిష్కరించి ఆచార్య గంటా జలంధర్‌రెడ్డి చేస్తున్న సాహిత్యసేవను కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, డా. గంటా జలంధర్‌రెడ్డి, పోరెడ్డి రంగయ్య తదితరులతో కలిసి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించి గ్రంథ తొలిప్రతిని అందించి అంకితోత్సవం కావించారు. కృతిస్వీకర్త గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశనుండే బీజం పడాలని, ప్రస్తుత సమకాలీన పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయని వాపోయారు. చిన్ననాటి నుండే పిల్లలకు మాతృభాష దూరమవుతోందన్నారు. పాఠశాలల ప్రాంగణాల్లో ఉపాధ్యాయులతోనే మాతృభాష పరిరక్షణ సాధ్యమని స్పష్టం చేశారు. భాషా సంస్కృతి లోపిస్తుండడంవల్లే గురుశిష్యులు, తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాలు కృత్రిమంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 18లక్షల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 36లక్షల ప్రైవేట్ పాఠశాలలున్నాయని, దీన్నిబట్టే మాతృభాష పరిరక్షణ దుస్థితి అర్ధం చేసుకోవచ్చని అన్నారు. అనేక ఉద్యమాలతో సాకారమైన తెలంగాణ అస్తిత్వమైన భాషా సాహిత్యాలను కాపాడుకుంటూ మరింతగా భవిష్యత్తులో భావితరాలకు అందించాలని సూచించారు.



తెలంగాణ భాష-సమగ్ర పరిశీలన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గుత్తాసుఖేందర్‌రెడ్డి, చిన్నారెడ్డి, చెన్నయ్య, జలంధర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు

# ఎన్నెన్ని రూపాలు మాయమ్మో మొక్కుబడులు తెచ్చామమ్మ



నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో 'వైష్ణవీ అలంకారము'లో దర్శనమిచ్చిన శ్రీ శారదాంబ



అన్నపూర్ణా దేవి అలంకారంలో జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి



అఖిలాండేశ్వరీ దేవి అలంకారంలో శ్రీనగర్‌కాలనీ భ్రమరాంబిక దేవి

## హాస్టల్‌లో ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**హయత్ నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** హాస్టల్‌లో ఉరి వేసుకుని పారా మెడికల్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం చిల్లపల్లి గ్రామానికి చెందిన రాయిని అనిల్ కుమార్ (21)హయత్ నగర్ లోని డీఎంఐటీ విజయ రీసెర్చ్ ఆఫ్ పారా మెడికల్ లేబరేటరీలో రెండో ఏడాది చదువుతున్నాడు. ప్రస్తుతం అతను సామానగర్ లోని బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో అతను తన హాస్టల్ గదిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు టవల్, వైర్ సహాయంతో ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతసేపటికి అనిల్ కుమార్ డోర్ తీయకపోతే అనుమానం వచ్చి తోటి విద్యార్థులు డోర్ పగలగొట్టి చూడగా అప్పటికే అనిల్ కుమార్ ఉరివేసుకుని అపస్మారక స్థితిలో కన్పించాడు. వెంటనే అతన్ని కృష్ణవేణి హాస్పిటల్ కు తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి అప్పటికే మరణించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోన్ మాట్లాడుతూ బస్సు చక్రాల కిందపడి యువకుడు మృతి

**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):** చరవాణిలో మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై వస్తున్న యువకుడు ఆర్టీసీ బస్సు చక్రాల కిందపడి మృతిచెందిన విషాదకర ఘటన నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం - ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతానికి చెందిన సుబ్బారావు (20) తన అన్న బ్రహ్మంతో కలిసి మూడు నెలల క్రితం బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చాడు. కాకతీయ నగర్‌లో నివాసం ఉంటూ భవన నిర్మాణ కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అన్న బ్రహ్మం కుటుంబ సభ్యులతో నివసిస్తున్న సుబ్బారావు, గురువారం ఉదయం 11 గంటల సమయంలో పల్సర్ ద్విచక్రవాహనం (తిశి 39 వివి 8411)పై కాకతీయ నగర్ నుంచి బయలుదేరాడు.అప్పటికే చరవాణిలో మాట్లాడుతూ వస్తుండగా, సికింద్రాబాద్ నుంచి ఈసీఐఎల్ వైపు వెళ్తున్న కుషాయిగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నేరెడిమెట్ మూడు గుల్ల ప్రాంతానికి చేరుకుంది. అదే సమయంలో సుబ్బారావు ద్విచక్రవాహనం అదుపు తప్పి బస్సు కింద పడటంతో వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు నేరెడిమెట్ పోలీసులు తెలిపారు.

## ఫోన్‌లో ఎస్ఐ ఫొటో డిపి పెట్టుకుని బెదిరింపులు!

**బంజారాహిల్స్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ ఫొటో డీపీగా పెట్టుకొని బెదిరింపులకు పాల్పడిన అగంతకులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. మెదక్-మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన వ్యాపారి గుండోజి సాయి కిరణ్‌కు 10వ తేదిన రెండు ఫోన్ నంబర్ల నుంచి ఫోన్ చేసిన అగంతకులు తాము ఎస్బీఐ కలెక్షన్ ఏజెంట్లమని చెప్పారు. క్రెడిట్ కార్డు బకాయి వెంటనే చెల్లించాలని లేదంటే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ బెదిరించారు. ఇందుకోసం బంజారాహిల్స్ ఎస్సై రాఘవేంద్ర పేరుతో ట్రూకాలర్‌లో ఆయన ఫొటోను ఉపయోగించారు.

మిగతా 2లో

# పండిట్ దీన్ దయాల్ జయంతి



కూకట్‌పల్లి బీజేపీ క్యాంప్ కార్యాలయంలోపండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాజేశ్వరరావు



నార్సింగి చౌరస్తాలో జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు, బిజెపి సిద్ధాంత కర్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని జరుపుకుంటున్న బిజెపి నాయకులు మెండె నాగేష్, దుద్దాల లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి యాదవ్, జైపాల్‌రెడ్డి, శివరాజ్, బ్రహ్మాచారి, చెన్నయ్య, కృష్ణ తదితరుల దృశ్యం.



గుడిమల్కాపూర్ డివిజన్‌లో సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్.



మోతీలాల్ నెహ్రూనగర్ కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముఠ.



పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీనగర్ కాలనీలో మొక్కలు నాటుతున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

## సర్వసభ్య సమావేశం

**దుండిగల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

బౌరంపేట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మిద్దెల బాల్ రెడ్డి అధ్యక్షులు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-2025 సంవత్సరపు పరిపాలన నివేదికను, ఆదాయ వ్యయములు, లాభ నష్టములు, ఆస్తి అప్పులను ఆమోదించడ మైనది. సంఘం యొక్క నికరలాభము 51.91లక్షలు అర్జించడమయింది. సంఘ అధ్యక్షులు మిద్దెల బాల్ రెడ్డి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. దుండిగల్‌లో పడ్డీ ప్రొక్యూర్మెంట్ సెంటర్ పెడతామని చైర్మన్ రైతులకు హామీ ఇచ్చారు. ఎరువులు, విత్తనాలు సకాలంలో రైతులకు ఎటువంటి లోటు లేకుండ అందించినందుకు రైతులు సంఘం పని తీరును మెచ్చుకున్నారు. సంఘ కార్యదర్శి సయ్యద్ అసదుల్ల సంఘ పరిపాలన నివేదికను, సంఘ కార్యకలాపముల వివరములను సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ఏ వెంకటేష్, సంఘ డైరెక్టర్లు ఎస్. భీంరెడ్డి, దప్పు కిష్టయ్య, సి హెచ్ మహిపాల్ రెడ్డి, వి. పద్మావతి, డి ఇంద్రసేనా రెడ్డి, ఈదులకంటి యాదయ్య, ఎస్ పోచమ్మ, ఆరకలి జీతయ్య, కె. మోహన్ నాయక్, పార్వ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాన చేస్తున్న హన్మంత్‌రెడ్డి

**కొంపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

సీసీ రోడ్డు శంకుస్థాపనలో నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 120 గజాల కాలనీ దుల్లపల్లిలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించారు. వారి సమ్యసపై స్పందించి హన్మంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.12 లక్షల మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో గురువారం కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ గారిశే రాజు, పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర , ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన కూన శ్రీశైలం గౌడ్



మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్‌కి నాళా లేకపోవడం వాళ్ళ వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రయిబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్ పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి.. సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జరిచేశారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్‌ను సన్మానించిన భజరంగ్‌సేన

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 25ప్రభాతవార్త:**

నగరంలో పండుగలను ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేస్తున్న పోలీసుల సేవాలను వెలకట్టలేనివని తెలంగాణ భజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్‌లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ భజరంగ్‌సేనా ఆద్వర్యంలోనగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా సివిఆనంద్‌ను శాలువ కప్పి వినాయక మెమెంటోను అందచేశారు. కార్యక్రమంలోఠాకూర్ వికాష్‌సింగ్,మనోజ్‌మాల్‌గిడి,నరేష్ పాల్గొన్నారు.

## 53వ రామాయణ కవి సమ్మేళనం



ఎగ్జిబిషన్‌లో జరిగిన కవి సమ్మేళనం పాల్గొన్న కవులు

**బేగంబజార్,సెప్టెంబర్ 25ప్రభాతవార్త:**

రాజస్థానీ ప్రగతి సమాజ్,ఎగ్జిబిషన్ సొసైటి సంయుక్తంగా53వ రామాయణ ఉత్సవంలో భాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కవి సమ్మేళనం జరిగింది.కవి సమ్మేళనానికి అంతర్జాతీయంగా ప్రఖ్యాత వ్యంగ్య కవి వేణుగోపాల్‌భట్టాడ్,పండిట్ రామకృష్ణపాండే అధ్యక్షతన కొనసాగింది.రామాయణమేళా కన్వీనర్ గోవింద్‌రాఠి పర్యవేక్షణలో కొనసాగింది.ఈకార్యక్రమంలో డాక్టర్ మోహన్‌గుప్త,జస్మత్ భాయ్ పటేల్, మేఘారాణి,డాక్టర్ భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి

**: మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఎన్ నగేష్ బాబు**



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**దుండిగల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఎన్ నగేష్ బాబు తెలిపారు. గురువారం దొమ్మర పోచంపల్లిలోని చింతలకుంట చెరువు వద్ద మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఎన్ నగేష్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, చెరువులు కుంటలు వద్ద చెత్త పడవేయొద్దని, సింగిల్ ప్లాస్టిక్ వాడవద్దని సూచించారు. సింగిల్ ప్లాస్టిక్ వాడిని వారిపైన ప్లాస్టిక్ బ్యాన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. చెత్తను బయటపడవేయకుండా చెత్తను స్వచ్ఛ ఆటోలోనే వేయాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై జరిమానా, జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సుభాష్, వార్డ్ ఆఫీసర్స్, ఆర్‌పి లు, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వెంచర్ రోడ్ ఎలా సాధ్యం? : ఆకుల సతీష్



డి.టి అవినాష్‌కు వినతి పత్రం అందజేస్తున్న సతీష్, తదితరులు

**దుండిగల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

దాదాపు 26 ఎకరాలు రెండు వందల కోట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రైవేట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన జే ఎన్ ఎస్ /రుద్ర కన్సస్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి రోడ్డును తొలగించాలని గురువారం ఆకుల సతీష్ కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంతో పాటు దుండిగల్ డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండలం, బౌరంపేట గ్రామంలో ప్రైవేట్ వెంచర్ రుద్ర/జేఎన్ఎస్ ఇన్ఫ్రాకు చెందిన సర్వేనెంబర్ 146, 147లో నిర్మాణాల కోసం ప్రభుత్వ భూమి 166/1,166/3 నుంచి మున్సిపల్ రెవెన్యూ అనుమతులు లేకుండా, గత రెండు నెలలుగా కాంగ్రెస్ నాయకుల సహకారంతో 40 ఫీట్ల రోడ్డు వేస్తున్న, కమిషనర్ నుండి కలెక్టర్ దాకా ఫిర్యాదు చేసిన అధికారులు విచారణ కమిటీ అంటూ కాలయాపన చేస్తున్నారు తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కబ్జా చేసుకుని రోడ్ల నిర్మాణం జరుగుతున్న అధికారులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం చూస్తే ప్రభుత్వ భూముల పరిరక్షణ కన్నా ప్రైవేటు వెంచర్ అనుమతుల కోసం రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ విధంగా ప్రవేటు వెంచర్ కోసం ప్రభుత్వ భూమిలో నుంచి 40 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి అనుమతులు లేకుండా జరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుడే కాకుండా మున్సిపల్ రెవెన్యూ కలెక్టర్ వరకు సహకరించడం చూస్తేనే ప్రభుత్వ భూముల పరిరక్షణ పట్ల అధికారుల చిత్తశుద్ధి ఏంతో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణం తొలగించి, కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడకుండా సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. 200 కోట్ల విలువైన 26 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, అరుణ్ రావు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్న పూర్ణా దేవి అనుగ్రహించు తల్లీ ...దర్శనానికి పోటెత్తిన భక్తులు



అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.

**బేగంపేట సెప్టెంబరు 25,ప్రభాతవార్త**

మాతా అన్నపూర్ణేశ్వరీ మమ్ము అనుగ్రహించు తల్లీ అంటూ భక్తులు అమ్మ వారిని వేడుకున్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో అమ్మ వారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మ వారి ఆలయాన్ని రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు.అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసారు.అమ్మ వారిని దర్శించుకునేందుకు జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్ద ప్రసాదాల వితరణ చేసారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ల ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.దసరా పండుగ నేపధ్యంలో పాఠశాలలకు సెలవలు రావడంతో భక్తులు కుటుంబ సభ్యులతో కల్సి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.

## జాబ్ కేలండర్ ప్రకటించి, నిరుద్యోగ భృతి ఇవ్వాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య



అమరణ నిరాహార దీక్ష చేపట్టిన అశోక్‌కు మద్దతుగా మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

ఉస్మానియా ఆస్పత్రిలో కొనసాగుతున్న అశోక్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలపాలని కోరుతూ అతని భార్య సునీత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్యను కలిశారు. గురువారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో ఆర్.కృష్ణయ్యను కలుసుకొని తన భర్తకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 'నిరుద్యోగ సమస్యపై అశోక్ తెగించి కొట్లాడుతున్నారు.12 రోజులు ఆమరణ నిరాహార దీక్ష విషయం సరికాదు.. అణిచివేస్తే భారీ మూల్యం తప్పదు. అశోక్ ఏం జరిగినా బాధ్యత ప్రభుత్వానిదే.సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యం మంత్రులకు, ముఖ్యమంత్రికి లేదు.నిరుద్యోగ సమస్యపై విద్యార్థులు, నిరుద్యోగులు రోడ్డుమీదికి వచ్చే అవకాశం ఉంది' అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరుద్యోగుల పోరాటాలతో ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్తున్న ముఖ్యమంత్రి వారి సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదు.ఇంకా మూడేళ్ల ప్రభుత్వం ఉన్నందున నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలి. రిటైర్మెంట్, ప్రమోషన్లు, భర్తీ కానీ పోస్టులు ఉన్నప్పుడు వాటిని భర్తీ చేస్తేనే పాలన సౌలభ్యంగా ఉంటుంది. ఉద్యోగులు అధికారులు లేకుంటే పాలన ఎలా సాగుతుందని ఆయన ప్రశ్నించారు. అశోక్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని, వెంటనే జాబ్ కేలండర్ ప్రకటించి, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, అశోక్‌తో చర్చించి ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సొంత హాస్టల్స్ మీద పోరాటం ఉంటుంది.జీవో నెంబర్ 29 ని రద్దు చేయకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక నోటిఫికేషన్ కూడా లేదని విమర్శించారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నందునే అమరణ నిరాహారదీక్షకు అశోక్ దిగారు.12 రోజులవుతున్న ఒక్క మంత్రి కూడా ఈ విషయంపై స్పందించకపోవడం బాధాకరమన్నారు.ఈ రోజు సాయంత్రం లోపు అశోక్‌తో చర్చలు జరపాలి.. లేని పక్షంలో ఒక్క పిలుపుతో మరో నేపాల్ కావడం తప్పదని హెచ్చరించారు. గ్రూప్ 1 ఆస్పరెంట్ యూన్సీరాణి మాట్లాడుతూ ఏడాది తిరిగేలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఎక్కడని నిలదీశారు. నిరుద్యోగుల పట్ల చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దసరా లోపు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,నీలం వెంకటేష్, చెరుకు మణికంఠ, రాజ్‌కుమార్,చిల్లపల్లి అంజిలు మాట్లాడుతూ రెండేళ్ల కావస్తున్న రెండు లక్షల ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదని, కాళీ పోస్టులు భర్తీ చేయలేక ప్రభుత్వ పాఠశాలు నిర్వీర్యం అవుతున్నాయని పేర్కొన్నారు.

### ఔట్ సోర్సింగ్, టీచింగ్ ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మద్ రాజమ్మద్

**సైఫాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:**

తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ స్కూల్స్‌లో గత 15 సంవత్సరాలుగా ఔట్‌సోరి ్సంగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు తక్షణమే ఏజెనీ ్స వ్యవస్థను రద్దు చేసి గత 12 నెలల నుంచి చెల్లించాల్సిన వేతనాలను చెల్లించాలని సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మైనారిటిస్ ఔట్‌సోరి ్సంగ్, నాన్ టీచింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ మాట్లాడుతూ గత 12 నెలలుగా వీరికి వేతనాలు లేకపోవడంతో ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, వేసవి సెలవుల్లో కూడా వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, సీనియర్ అసిస్టెంట్స్, డిప్యూటి వార్డెన్స్‌లకు ప్రతి ఏడాది 1000 రూపాయలు ఇక్రిమెంట్ చెల్లించాలని ఆయన కోరారు. తమ సమస్యలపై ఇటీవల రాష్ట్ర మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి, సిఎం దృష్టికి తీసుకువెళతాననా హామీ ఇచ్చారని చెప్పారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎండి యాకుబ్‌పాషా, షేక్ జానీ బాషా, సుల్తానా షామిన్, ఫిలోమినా ఎం.డి. సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

### కనుల పండుగగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషవాహన సేవ

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**

శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల నేపథ్యంలో స్వామివారి సుప్రభాత సేవ, భగవదారాధన, హోమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు పెద్దశేషవాహన సేవను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి యం. శ్రీనివాసశర్మ, ఛైర్మన్ సిపిరి అర్జున్‌యాదవ్‌లతోపాటు సభ్యులు దినేష్‌కుమార్, సుందర్శన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కోనేరు సాయి ప్రసాద్, తుమ్మల గీతా చౌదరి, సుబ్బారావు, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి : ఏసిపి నరేష్ రెడ్డి

**సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** రానున్న దసరా,బతుకమ్మ పండుగలకు పిల్లలకు స్కూల్స్ సెలవులు ఉండడంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదునుగా ఇండ్లల్లో ఎవరు లేనిది చూసి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలనగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. దసరా పండు దృష్ట్యా చోరీలను నియంత్రించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామని ఏసిపి నరేష్ రెడ్డి తెలిపారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలనగర్ డివిజన్ అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగల సందర్భంగా ఊరెళ్లే వారికి ఏసిపి నరేష్‌రెడ్డి, సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు పలు సూచనలు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో పోలీసులు నిఘా నేత్రం కింద ప్రజలు, కార్పోరేట్ కంపెనీల సీఎస్.అర్.సహకారంతో ఇప్పటికే సీసీటీవీలను ఏర్పాటు చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊర్లకు వెళ్తున్నప్పుడు ఇరుగు పొరుగు వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పారు, ఊర్ల వెళ్ళే వారు స్థానిక పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించాలని కోరారు. దూరం ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస్ అధికారులకు తెలపాలని, దీంతో వారి వివరాలను రిజిస్ట్రర్‌లో నమోదు చేసుకొని ఊరెళ్లిన వారి ఇండ్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

కొత్త వ్యక్తులు,అనుమానస్పదంగా ఉన్న వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా, సైబరాబాద్ పోలీస్ వాటాప్స్‌నెం 9490617444కు సమా చారం ఇవ్వాలని కోరారు.

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరీ పాశుపతి చండీ హోమం



హోమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు

**నిజాంపేట్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

విజయదశమి మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు శ్రీ శివానంద గౌరీ దేవి అలంకరణలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం నిజాంపేట్ లోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు గౌరీ పాశపతి చండీ హోమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శివానంద గౌరీ అంటే ఇటు శివ స్వరూపంలో ఐశ్వర్యాన్ని ఇస్తూ గౌరీస్వరూపంలో ముత్తయిదువులందరికి కూడా సౌభాగ్యాన్ని ఇచ్చేటువంటి అమ్మవారని తెలిపారు. ఈ అమ్మవారు శివ నృత్య రూపంలో శివానంద గౌరీగా మనకు దర్శనమిస్తున్నదని, ఈరోజు అమ్మవారిని దర్శించినట్లయితే సౌభాగ్యము ఐశ్వర్యము కలుగుతుందన్నారు. ప్రజలందరికీ సౌభాగ్యం ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుచున్నవన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాదిలాల్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

### పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి



పురస్కారాలను ప్రదానం చేస్తున్న ప్రముఖ సినీదర్శకులు, ఇట్‌క్లా అవార్డుల కమిటీ చైర్మన్ రేలంగి నరసింహారావు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని ప్రముఖ సినీదర్శకులు, ఇట్‌క్లా అవార్డుల కమిటీ చైర్మన్ రేలంగి నరసింహారావు అన్నారు. సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం(ఇట్‌క్లా) అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో 'అక్కినేని-ఇట్‌క్లా' 'విశ్వ తెలుగు వెలుగు పురస్కారాల ప్రదానోత్సవ సభ గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళామారుతి కళావేదికలో దక్షిణమధ్యరైల్వే విశ్రాంత జనరల్ మేనేజరన సి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేలంగి నర్సింహారావు చేతులమీదుగా మాస్టర్ ఆఫ్ మిమిక్రి, ధ్వన్యవధాన సమ్రాటన మిమిక్రి శ్రీనివాస్, ప్రముఖ గాయకుడు బి.వినోద్‌బాబులకు అందించి గౌరవించారు. కార్యక్రమంలో శతాదిక సినీనిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, రైల్వే జాతీయ కార్మిక నేత పి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపారంలో నష్టాలు రావడంతో వ్యక్తి ఆత్మహత్య

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** వ్యాపారంలో నష్టాలు వస్తున్నాయని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే జి.ఆర్.పి. పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రామ్ నగర్ గుండు ప్రాంతానికి చెందిన సతీష్ కుమార్ (46) చాపల వ్యాపారం చేస్తుంటాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొంత కాలంగా వ్యాపారంలో నష్టాలు రావడంతో మనస్తాపం చెంది బుధవారం రాత్రి చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గూడ్స్ రైల్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసును సికింద్రాబాద్ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### స్క్రాప్ ప్రభుత్వ వాహనాల బహిరంగ వేలం పాట నిలిపివేత..

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ, దూలపల్లి ప్రాగణంలో ఉన్న 4 పాత స్క్రాప్ ప్రభుత్వ వాహనాల బహిరంగ వేలం తేది: 27.9.2025న మధ్యాహ్నం 3.00 గంటలకు ఉన్న వేలం పాటను, పరిపాలనా కారణాల వలన వేలం పాటను నిలిపివేస్తున్నట్లుగా తెలియచేయటం జరిగింది.

### ఫోన్‌లో ఎస్ఐ ఫొటో డిపి పెట్టుకుని బెదిరింపులు

(మొదటి పేజీ తరువాయి)

దీనికితోడు అవమానకరంగా మాట్లాడి అతన్ని బెదిరించారు. జరిగిన సంఘటనపై బాధితుడు ఫోన్ నంబర్లు, అగంతకులు ఉపయోగించిన డీపీతో కూడిన స్క్రీన్‌షాట్లతో బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### అందరూ బస్తీ బాట పట్టండి

(మొదటి పేజీ తరువాయి)

కబూతర్‌ఖానా, బారాగల్లీ, గొల్ల కిడికి, మురళీనగర్‌తో పాటు పలు బస్తీలలో ఆయన ద్విచక్ర వాహనంపై పర్యటించారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను ఆయన స్థానిక ప్రజలన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు, సిబ్బంది బస్తీలలో పర్యటించి ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించటంతో పాటు సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్ డా.నరసింహులు, మెట్రో జోన్ సిఈ ప్రభాకర్, సౌత్ జోన్ ఇంఛార్జి ఎస్ఈ వెంకన్న, చార్మినార్ డిఈ ఎం.శ్రీధర్, చార్మినార్ ఏడిఈ మక్సూద్, చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్, హుస్సేనీఆలం ఏఈ రాములు పాల్గొన్నారు.

### వైష్ణవీ అలంకారములో శ్రీ శారదాంబ

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** భాగ్యనగరంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో 'వైష్ణవీ అలంకారము'లో దర్శనమిచ్చిన శ్రీ శారదాంబ శ్రీ శారదా శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయంలో కొలువుతీరిన శ్రీ శారదాంబ గురువారం 'వైష్ణవీ అలంకారము'లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో సర్వసేవ, లక్ష కుంకుమార్చన, ఉదయాస్తమానపూజ, స్వర్ణకమల పూజ, సప్తశతి పారాయణ, సువసిని పూజ, శ్రీ చక్రార్చన సర్వపూజ తదితర పూజా, సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా సుమారు నాలుగువేల మందికి అన్నసంతర్పరన చేశారు.

### అన్నపూర్ణాదేవిగా పెద్దమ్మతల్లి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గురువారం భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న పెద్దమ్మతల్లిని దర్శించు కొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు ఆలయంలో బారులు తీరారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం 3 గంటల నుంచి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక సభ్యులు పి. విష్ణువర్ధన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. గురువారం రాత్రి పెద్దదమ్మతల్లి ఉత్సవ మూర్తికి పల్లకిసేవ, పవళింపు సేవ నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉన్న భ్రమరాంబిక దేవి గురువారం భక్తులకు అఖిలాం డేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చింది. ఉదయం నుంచి ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు, పారా యణం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్‌తోపాటు పాలకమండలి సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్సవాల నేపథ్యంలో భ్రమరాంబిక దేవి శుక్రవారం మహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమి వ్వనుంది.

## అన్నపూర్ణ దేవిగా బల్కంపేట ఎల్లమ్మ

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** గురువారం నాడు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారు వివిధ రకాల మిఠాయిలు, తిను బండారాలు,ఫలములతో అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శన మిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదే విధంగా ఆలయ శేఖర్, ఆలయచైర్మన్ కొత్త పల్లి సాయిబాబా గౌడ్, సూపరిండెంట్ హైమావతి, ఆలయ సిబ్బంది అమ్మవారి దర్శనార్థం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్,రంగాచారిలు, వారి బృందం అమ్మవారికి, వచ్చినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలను, వేద ఆశీర్వచనాలను భక్తులకు అందించారు.

### ఘనంగా ప్రారంభమైన వనస్థలిపురం శ్రీవారి బ్రహ్మోత్సవాలు



శ్రీవారి బ్రహ్మోత్స వాలలో పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు.

**వనస్థలిపురం. సెప్టెంబర్.25.ప్రభాతవార్త.**
వనస్థలిపురం సచివాలయ నగర్ కాలనీలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ సహస్రనామార్చన శ్రీవారి కల్యాణ మహోత్స వం, స్వామివారిని శేష వాహనంపై త్రివేది ఉత్స వం అఖండ దీపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మినీ ట్యాంక్‌బండ్‌లో అభివృద్ధి పనులకు శ్రవణ్ పునాది



**నేరేడ్‌మెట్ సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
సఫిల్గూడ మినీ ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఊపిరి పోసే పనులు త్వరలో మొదలకానున్నాయి అని కార్పొరేటర్ శ్రవణ్ పేర్కొన్నారు. గురువారం దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఆర్కిటెక్ట్ కన్సల్టెన్సీ ద్వారా రూపొందిన డిజైన్లను స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటైనింగ్ వాల్ నూతన డిజైన్, పార్క్ అభివృద్ధి, ప్రవేశ ద్వారం సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్మాణం వంటి పలు పనులకు ఆమోదం లభించింది. దసరా పండుగ అనంతరం ఈ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను శ్రవణ్ ఆదేశించారు. అదేవిధంగా సర్దార్ పటేల్ నగర్‌లోని గ్యాస్ క్రియేషన్ యూనిట్‌ను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. వెంటనే పనులు మొదలయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్‌కు సూచించారు. స్మశానవాటికలో నిర్మించాల్సి న అస్థికల గది (కలశాల గది)తో పాటు మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటిని ఆధునిక నమూనాగా మార్చేలా డిజైన్లు పంపాలని ఆర్కిటెక్ట్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డి.ఇ మహేష్, ఏ.ఇ నవీన్, రమేష్, ఆర్కిటెక్ట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తి బాట : ఏఈ



**కుషాయిగూడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త.**
టీజీఎస్పీడీసీఎల్ ఆదేశానుసారం బస్తి బాట ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుషాయిగూడ ఏఈ రామకృష్ణ పేర్కొన్నారు. బస్తి బాట కార్యక్రమంలో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లో సిబ్బందితో కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సింగిల్ ఫేస్ లైన్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి త్రీఫేస్ లైన్లు వెంటనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్స్టేషన్ పరిధిలో ఎక్కడ సమస్యలు ఉన్న పరిష్కరించే క్రమంలో అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్తు సౌకర్యాలను అందించడానికి ఉన్నతాధికారుల ఆదేశానుసారం తాము అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, కాలనీవాసులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, పత్రి శ్రీనాథ్, శ్రీహరి, ఉపేందర్ రెడ్డి,ఎస్ ఎం సాహెబ్, సలీం , రంగస్వామి,దుబాయ్ రావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్లపై పారుతున్న చెరువు నీటి సమస్యను పరిష్కరించాలి



ఎమ్మెల్యేను కలిసిన తట్టి అన్నారం గ్రామస్థులు.

**హయత్ నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధి తట్టి అన్నారం చెరువు నిండి సమీపం లోని మారుతీ నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీలలోకి వరదనీరు జాలువారి రోడ్లపై పారుతొందని ప్రజలు రోడ్లపై నడవలేక పోతున్నారని ఆయా కాలనీల వాసులు గురువారం ఎమ్మెల్యేను కలిసి ఫిర్యాదు చేశారు. హనుమాన్ నగర్ లో రెండు లైన్లలో ఇండ్లల్లోకి వరద నీరు చేరడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.. దీనిపై ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కారం చూపాల్సిందిగా పెద్ద అంబర్పేట్ ఇంచార్జ్ కమీషనర్ అమరేం దర్ రెడ్డి, మున్సిపల్ ఏఈని ఆదేశిం చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారు ఇరువురు కాలనీలో పర్యటించి పైప్ లైన్ ద్వారా జలవారుతున్న నీటిని మళ్లించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని చెప్పారని వివరించారు. కార్యక్రమంలో మారుతీనగర్ కాలనీ అధ్యక్షులు భాస్కరాచారిప్రతినిధులు సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి రాంజీ నాయక్, రాఘవేంద్రనగర్ కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ప్రతినిధులు జంగయ్య, మానయ్య, హనుమాన్ నగర్ కాలనీ వాసులు కోటేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**తుర్కయంజాల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్క్యయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలో పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన అందించిన అంత్యోదయ స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించేలా పనిచేస్తుంది అనే గుర్తుచేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్దేవ్ రెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, మల్లెల ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, గుండా కృష్ణ, ధారా వెంకటేష్, నాగరాజు, దాసు, జ్ఞానేశ్వర్ చారీ, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ పోలీస్ ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం



**నేరేడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):**
వృద్ధులు ఎవ్వరూ ఒంటరి కాదు .. మీకు మేమున్నాం. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను ఆదుకోవడమే నిజమైన సేవ" అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన గోల్డెన్ కేర్ (సీనియర్ సిటిజెన్ కేర్ అండ్ కంసర్న్) కార్యక్రమాన్ని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్‌లోని రాచకొండ సిటీ ఆఫీస్‌లో సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తల్లిదండ్రుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, వారిని నిర్లక్ష్యం చేస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 47 పోలీస్ స్టేషన్లలో ప్రతి స్టేషన్ పరిధిలో 10మంది చొప్పున 70 ఏళ్ల పైబడిన వృద్ధులను ఎంపిక చేస్తున్నామని, మొత్తం 470 మంది వృద్ధులను ప్రత్యేక పర్యవేక్షణలోకి తీసుకున్నామని తెలిపారు. వారిని ప్రతి వారం పలకరిస్తూ, వారి సమస్యలను విని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు పోలీసులు సిద్ధంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులకు మానసిక ధైర్యం, భద్రతా భరోసా కల్పించడంతో పాటు నేరాల బారిన పడకుండా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవడంపై వారికి సూచనలు చేస్తామని, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మార్గదర్శనం చేసి త్వరలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తామని ప్రకటించారు."మీరు ఏ సమస్యలు ఎదుర్కొన్నా మాకు చెప్పండి. పండుగల సమయంలో మీకు మేమే ముందుగా పలకరిస్తాం. మీరు ఎప్పుడూ ఒంటరిగా లేరు. పోలీసులను మిత్రులుగా భావించండి" అని సీపీ వృద్ధులకు ధైర్యం చెప్పారు. దేవుడే ఈ సేవ చేసేందుకు అవకాశం ఇచ్చాడని భావిస్తున్నామని, రాష్ట్రం, దేశమంతా ఇలాంటి వ్యవస్థ ఏర్పడాలని ఆకాంక్షించారు. మన మందరం ఒకరోజు వృద్ధులం కావాల్సిందే కాబట్టి వారిని చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరింత విస్తరించి అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది" అని సుదీర్ బాబు స్పష్టం చేశారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్తతో పాటు మరొకరి అరెస్టు

**కుషాయిగూడ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
భార్యపై అనుమానంతో కత్తితో గొంతు కోసి పారిపోయిన భర్తతోపాటు మరొకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో రాధిక చౌరస్తా అనుపురం గల భార్య మంజుల వివాహేతర సంబంధం పెట్టుకున్నదని అనుమానంతో రక్ష పెంచుకున్న భర్త బోడ శంకర్ ఈనెల 19 రాత్రి 11:30 గంటల ప్రాంతంలో భార్య మంజుల గొంతు కోసి హత్య చేసి పారిపోయిన సంఘటన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం డిసిపి పద్మజ, అడిషనల్ డీసీపీ వెంకట రమణ , కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి ల పర్యవేక్షణలో కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ ఎల్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందితుడు శంకరును పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. ఎస్ హెచ్ ఓ , ఎల్. భాస్కర్ రెడ్డి తనదైన శైలిలో దర్యాప్తు ప్రారంభించి బ్యాంకు లావాదేవీలను ఆధారం చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేసి తనదైన శైలిలో నిందితుడు ఎక్కడ ఉన్నాడు గుర్తించగలిగాడు. నిందితు డు శంకర్ రోజు ఉదయం 8 గంటలకు పటాన్చెరువులో గల వరుసకు అల్లుడైన పొట్టపాక హరి కృష్ణ వద్దకు వెళ్లాడు. అల్లుడే హరికృష్ణకు హత్య విషయం వివరించగా భయాందోళనకు గురైన హరికృష్ణ తన దగ్గర షెల్టర్ ఇవ్వకుండా అమీన్ పురాలో నివాసముండే తన మేనమామ అయిన సత్యనారాయణ ఇంట్లో దాచి ఉంచాడు. అతి చాకచక్యంగా నిందితుడి లొకేషన్ ఛేదించిన భాస్కర్ రెడ్డి బృందం నిందితులతో పాటు నిందితునికి షెల్టర్ ఇచ్చి హత్య గురైన మంజుల అంత్యక్రియలల్లో సైతం ఏమీ తెలియనట్లుగా పాల్గొని రహస్యంగా ఉంచిన విషయమై హరికృష్ణ కేసు నమోదు చేయడంతో నిందితుడు శంకర్ తో పాటు హరికృష్ణను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. కేసును చాకచక్యంగా వేగ వంతంగా ఛేదించిన ఎస్ హెచ్ ఓ ఎల్ భాస్కర్ రెడ్డి బృందాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, డిసిపి పద్మజ ,అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసిపి యాస వెంకట్రెడ్డి లు అభినందించారు.

## వరద నీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ముందడుగు



**నేరేడ్ మెట్ సెప్టెంబర్ 25 ,ప్రభాతవార్త:**
మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడైనా ఇబ్బంది కలిగితే వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి ముందడుగు వేస్తూ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటారని మాజీ కార్పొరేటర్ ఇరుగొండ జగదీష్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల ఓల్డ్ నేరేడ్మెట్ దర్గా పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా మాన్హోల్స్ జామ్ కావడంతో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, వాటర్ వర్క్స్, హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని కాలువల్లోని అడ్డంకులు తొలగించి నీరు వెళ్ళేలా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్య పరిష్కారం కోసం కట్టుబడి పనిచేసే రాజశేఖర్ రెడ్డి వంటి నాయకుడు ఉండటం మల్కాజ్గిరి ప్రజలకు నిజమైన అదృష్టమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఇరుగొండ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ "మల్కాజ్గిరి ప్రజలకు ఎప్పుడైనా ఇలాంటి సమస్యలు తలెత్తితే మా ఎమ్మెల్యే గారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు అండగా నిలుస్తారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయన నేరుగా పర్యవేక్షించడం మాకు ధైర్యాన్నిస్తోంది. ఇది ఒక డైనమిక్ నాయకుని లక్షణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పంజా శ్రీకాంత్ యాదవ్, చేరన్ యాదవ్, మనీ యాదవ్, అభిషేక్, రఘు, యశ్వంత్, హేమంత్, నిశాంత్, చింటూ, శ్రీధర్, మహేష్, అరవింద్, ఇంద్ర, దుర్గమ్మ, మంజుల, లలిత తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకన్న, ఇతర స్థానిక నేతలు భాగమయ్యారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు



ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయంతోపాటు, నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్స వాలు ఆనందోత్స వాలతో చేసుకోవాలని సూచించారు. ఉత్స వాల సందర్భంగా ప్రభుత్వం నుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నల్ల పోచమ్మ అమ్మవారి దయతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం సుప్రభాతసేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శనం, ఏకాదశ హారతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హోమం, సాయంత్రం ప్రదోషకాల, చతుషష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హారతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక నేతలు పోగుల దయాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి సోదరులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు జెట్ట కిషోర్, పిల్లి నాగరాజు, బన్నాల ప్రవీణ్,పి. జితేందర్‌రెడ్డి,పంగ రాజేశ్వర్‌రెడ్డి, ఈగ అంజయ్య, శ్రీనివాసాచారి, కొండల్‌రెడ్డి, బిజెపి నేత శామీర్‌పేట ధర్మారెడ్డి, ఏమాండ్ల రాంరెడ్డి, పోగుల ఎల్లారెడ్డి, పోగుల శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పివి నర్సింహారావు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరం



జాతీయ ఎన్ఎస్ఎస్ దినోత్స వం సందర్భంగా ఎంవిఎస్ఆర్ కాలేజీలో రక్తదానం చేస్తున్న విద్యార్థి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
హైదరాబాద్ నగర శివార్లలోని ప్రముఖ నాదర్‌గుల్ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ ఎన్ఎస్ఎస్ దినోత్స వం సందర్భంగా భారతరత్న పివి నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారంతో కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్సాహంగా ఈ సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. అయితే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన విద్యార్థులను మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి పి కశ్యప్ అభినందించారు. అదే విధంగా కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్, డీన్లు, హెచ్ఓడిలు, అధ్యాపకులు విద్యార్థుల సామాజిక బాధ్యతను ప్రశంసించారు. ఈ మేరకు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు వారు అభినందించారు

### మామిడిపల్లిలో కనుల పండువగా శ్రీవారి కళ్యాణోత్సవం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి గ్రామంలోనున్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా శ్రీవారి కళ్యాణోత్స వం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్వామి వారి కళ్యాణోత్స వానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లాల్ సతీష్‌గౌడ్, లాల్ విజయ్‌గౌడ్, కళ్లెం సురేష్ గౌడ్, మంకాల భాస్కర్, కుర్మరి చెన్నయ్య, ఇనంపల్లి రాజు, ఆదిల్ల రజనీకాంత్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది :సుదీర్ రెడ్డి



నిర్మలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ వివేకానంద నగర్ కు చెందిన నిర్మల కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతూ ఆర్థికస్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు సుదీర్ రెడ్డిని సంప్రదించారు. అందుకు స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు అవసరమైన రూ. 2లక్షలు ముఖ్యమంత్రి సహాయనిది ఎల్ఓసీ చెక్కు మంజూరు చేయించారు. గురువారం నిర్మలకు ఎమ్మెల్యే చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు.



శ్రీకాత్యాయని దేవి అలంకరణలో శ్రీ దుర్గా పోచమ్మ

**వనస్థలిపురం. సెప్టెంబర్.25.ప్రభాతవార్త.**
బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా పోచమ్మ శ్రీ దుర్గా పోచమ్మ చౌరస్తా లో గల శ్రీ దుర్గా పోచమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం శ్రీ దుర్గా పోచమ్మ ను శ్రీ కాత్యాయని దేవి అలంకరణ భక్తులకు దర్శనమిచ్చింది. నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముద్దగౌని శేఖర్ గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

### పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో బతుకమ్మ సంబరాలు



ఫిర్జాదిగూడలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కమిషనర్ త్రిల్లేశ్వరరావు ,మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు

**మేడిపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ;**
పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ పరిధిలోని ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కార్యాలయ మహిళా సిబ్బంది తో కలిసి బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించినట్లు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని నగరపాలక సంస్థ కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర రావు తెలిపారు. రేపు కూడా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతాయని ఈ సంబరాలలో నగరపాలక సంస్థ పరిధిలోని మహిళలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

### శ్రీ సాయి డిగ్రీ పీజీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు



శ్రీ సాయి డిగ్రీ ,పీజీ కళాశాలలో బతుకమ్మ ఉత్స వాల నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
పూలను దేవతలా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ దిలీప్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాలలో బతుకమ్మ ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులు ధరించి వివిధ రకాల రంగు రంగుల పూలతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను సుందరంగా పేర్చి పూజలు నిర్వహించి, ఉత్సాహంగా ఆటలు, పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్స వాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా బతుకమ్మ ఉత్స వాలు నిలుస్తాయని తెలిపారు. ప్రకృతితో ప్రత్యక్ష సంబంధం కలిగిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రాంత సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అభివర్ణించారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు వాటి గొప్పతనం, విశిష్టత, ప్రాధాన్యతల గురించి తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివసచారి, కామర్స్ హెచ్ఓడి శేఖర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎల్ .వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అపర్ణ, మమత, గౌరీ, మేధా, నాజీరా, షర్మిల, జ్యోతి, అనురాధ, సుష్మ ,కీర్తి తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారికి సామూహిక సహస్ర కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహిళలు

**మలక్ పేట ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరిహర క్షేత్రం శ్రీ మైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి సామూహిక సహస్ర కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గురువారం అమ్మవారు భక్తులకు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంతో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ట్రస్ట్ చైర్మన్ సూగూరు రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారిని ఒక్కొక్క అలంకారంతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈనెల 28వ తేదీ ఆదివారం సామూహిక చండీ హోమం, 30వ తేదీ మంగళవారం సద్దుల బతుకమ్మ సాయంత్రం 7 గంటలకు సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ రెండవ తేదీ గురువారం విజయదశమి పర్వదినం సందర్భంగా శమీ పూజ తదితర ప్రత్యేక, పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్తాండ రావు, ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ, సభ్యులు సరాపు శ్రీహరి, రేణు అగర్వాల్, పారిజాత రెడ్డి, వనం సత్యేందర్, శెట్టి విజయకుమార్, రొడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి ఇతర న్యాయమూర్తులు.

### ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి



సేవా పక్వాడాలో భాగంగా మొక్కలు నాటిన పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్, బొక్క నర్సింహారెడ్డిలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** భారతీయ జనసంఘ్ నాయకుడు, అంత్యోదయ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని దీన్‌దయాళ్‌నగర్ (బిజెపి క్వార్టర్స్ )లో ఘనంగా జరిగాయి. కార్పొరేషన్ సెక్టార్ 2 బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు దీన్‌దయాళ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి సేవా పక్షోత్స వాల సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో యెల్మేటి దేవేందర్‌రెడ్డి, సూల ప్రభాకర్, కీసర గోవర్ధన్‌రెడ్డి, కోడూరు సోమేశ్వర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, పసునూరి బిక్షపతిచారి, గాజుల మధు, సిద్దాల శ్రీనివాస్, కరుణానిధి, ఇంద్రావత్ రవినాయక్, కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, గౌరీ శంకర్, కీసర హరినాథ్‌రెడ్డి, చెవ్వ శ్రవణ్, భీమ్‌రాజ్, నీలా రవినాయక్ పాల్గొన్నారు.

**సైదాబాద్ డివిజన్‌లో...**



పండిత్ దీన దయాళ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను సైదాబాద్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండిత్ దీన దయాళ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సూరజ్, నాయకులు సురేఖ, రవి తదితరులు పాల్గొన్నారు.

### పార్కులో అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ ఎస్‌బిహెచ్ ఆఫీసర్స్ కాలనీ పార్కులో రూ.5.98లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ బాబు, సుబ్బారెడ్డి, సోమయ్య, వెంకటేశ్వర్‌రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**దేవాలయంలో..**
సాయినగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో షెడ్ రూఫ్, ఎస్ఎస్ ఫ్లోరింగ్ పనులను కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రకాష్, సాయి, సుధా కర్, సందీప్, సాగర్, జమున, కేశవ్, రాహుల్ పాల్గొన్నారు.

### కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు



ఉప్పల్ బొప్పన్ చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ బొప్పన్ చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా గత నాలుగు రోజులుగా ఉత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. ఉదయం సుప్రభాతసేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శనం, ఏకాదశ హారతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హోమం, సాయంత్రం ప్రదోషకాల, చతుషష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హారతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పూజారి సుమన్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నేతలు పిల్లి నాగరాజు, జెట్ట కిషోర్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు వినోద్‌రెడ్డి, నిరంజన్‌చారి, ఉపేందర్, రాంరెడ్డి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకగా నిలుస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. నాగోల్ లోని ఉప్పల నివాసం వద్ద ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు అంగర వైభవంగా నిర్వహించారు. మహిళలు కోలాటం, దాండియా ఆడుతూ పాడుతూ నృత్యం చేశారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని ఆయ న అన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ సాంస్కృతిక వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.